# M.A.L.D. Govt. Degree & pg College,

Gadwal – 509125,

**Jogulamba Gadwal Dist., Telangana State**

NAAC Re-accredited with "B++" Grade, Affiliated to Palamuru Universityy

# మన ఊరు-మన చరిత్ర

Jogulamba

MY VILLAGE : Gopaldinne MANDAL : ITIKAYAL DISTRICT : GADWAL

## STUDENT STUDY PROJECT 2022-23

SUBMITTED TO

TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD

&

COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD

**SUBMITTED BY:**

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| | M.Swathi | 20033024405058 | BA |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

SUPERVISOR :

Sri. J. Bikya Naik :

(College Coordinator)

Sri. M H Nagabhushanam

( Dist Coordinator)

Principal

PRINCIPAL
MALD Govt. Degree College
GADWAL

Dr.D. Sreepathi Naidu, M.A. B.Ed, Ph.D.,

# గోపాల్ దిన్నె గ్రామ చరిత్ర

గోపాల దిన్నె గ్రామం ఇటిక్యాల మండలం, జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్నది. గోపాలదిన్నె గ్రామానికి ఈ పేరు రావడానికి గల కారణం పూర్వం ఈ ప్రాంతంలో ఆవుల కాపాలదారులు ఎక్కువగా ఉండేవారు. అందుకే గోపాల్ ఉన్న దిన్నె అనగా ప్రాంతం కాబట్టి ఈ గ్రామానికి గోపాల దిన్నె పేరు వచ్చింది. ఈ గ్రామంలో శివ ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం, గుంటిరంగస్వామి ఆలయం ప్రసిద్ధి చెందినది. ఈ ఆలయంలో శ్రీ విష్ణుమూర్తి -గా కొలువుయున్నాడు. ఈ ఆలయ ప్రాంగణంలో సాక్షాత్తు శ్రీ ఆంజనేయ స్వామి పాదాలు గలవు. ఈ గ్రామంలో ప్రజల జీవన విధానం వ్యవసాయం మరియు కూలి పై ఆధారపడి ఉన్నారు. గ్రామంలో ప్రజలందరు సౌభ్రాతృత్వం వ్యవసాయ పనులలో అనుసంధానంగా కల్గి ఉంటారు.

గోపాలదిన్నెలో పండించే పంటలు మిరప, కంది, వేరుశెనగ, పత్తి కమ్మరి, వడ్డల, చాకలి, గీత కార్మికులు, వృత్తులవారు ఉండేవారు. ఇప్పుడు ఈ వృత్తుల వారు లేరు. పాడి పంటలు సమృద్ధిగా పండించేవారు గొర్రెలు, బర్రెలు, కోళ్ళ పెంపకం చాలా ఎక్కువగా ఉండేది. ఆవుల పెంపకం చాలా ఎక్కువగా ఉండటం వల్లనే గ్రామానికి ఈ పేరు వచ్చింది. పాఠశాలకు విద్యుత్ సౌకర్యం అనేది 1985లో వచ్చింది. అప్పుడు చాలా సంతోషంగా విద్యార్థులు ఉన్నారు. ప్రస్తుతం విద్యుత్ సౌకర్యం ఉన్నందువల్లన డిజిటల్‌గా ఉపయోగిస్తున్నారు. మా గ్రామంలో కోలాటం వినోదం ఉన్నది. గ్రామంలో ప్రత్యేక పండుగలు, దసరా దీపావళి, సంక్రాంతి, ఉగాది. ఇంకా ఏరువాక పండుగ రోజున ఎద్దుల మొకల పందెలు జరుపుకుంటారు. గ్రామంలో పారిశుద్ధ్యవ్యవస్థ అప్పుడు ఏమి బాగులేదు. కాని ఏ ఇప్పుడు చాలా మెరుగుపడింది.

## భౌగోళిక నైసర్గిక స్వరూపం :-

### జల వనరులు :-

గొపలదిన్నె గ్రామంలో 10 వాగులు ఉన్నాయి. కానీ వర్షకాలంలో మాత్రమే నీరు ఉంటాయి. మిగతా కాలంలో నీరు ఉండవు. అలాగే 1 కాలువ ఉన్నది. అందులోని నీటిని మా గ్రామంలో రైతులు వ్యవసాయం కోసం వినియోగించు కుంటారు. దాదాపు 100 ఎకరాల భూమి ఈ నీట వినియోగించుకుంటారు. గొపాలదిన్నెలో ఊరు యొక్క ప్రారంభంలో ఒక చెరువు ఉన్నది. దానిని రాబిరెడ్డి చెరువు అని పిలుస్తారు. వర్షకాలంలో మాత్రమే నీరు నిల్వ ఉంటుంది. మిగతా సమయంలో ఈ చెరువులో వేరుశెనగ, పుచ్చుపొందు పంటలు పండిస్తారు. అలాగే ఈ గ్రామంలో 30 బావులు ఉన్నాయి. వీటి ద్వారా 100 ఎకరాల భూమిలో పంటలు సాగుచేస్తారు. పూర్వం ఊరిలో ఉన్న చెంద్రబావి లో నుంచి గ్రామంలో త్రాగునీటి వినియోగించుకునేవారు. అలాగే 80 బోరుబావులు కలవు. అయితే అందులో నీరు చాలా తక్కువగా ఉన్నది. ఈ బోరుబావుల ద్వారా 250 ఎకరాల భూమిలో పంటసాగు చేస్తారు. విద్యుత్ సౌకర్యం లేనప్పుడు వ్యవసాయాన్ని మోటా ద్వారా నీటి వినియోగించు

### వనరులు :-

మా గ్రామంలో నెమళిల గుట్ట అనే ప్రాంతం ఉన్నది. అక్కడ నెమళిలు చాలా ఎక్కువగా ఉంటాయి. అక్కడ చాలా ఆహ్లాదకరమైన వాతావరణం కల్గి ఉంటుంది. 1500 ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూమి ఉంటుంది. ఇందులో చాలా భూమి శాతం వ్యవసాయన్ని వర్షాల పై ఆధారపడి వ్యవసాయం జరుపుతారు. గ్రామంలో బంజర భూమి 90 ఎకరాలు కల్గి ఉంటుంది. ఇది వ్యవసాయానికి పనికిరాదు. గ్రామంలో ఒక 40 ఎకరాల ఉమ్మడి భూమి ఉన్నది. ఈ భూమి ఊరిలో దేవాలయములకు సంబంధించినది. దీనిలో గుడి యొక్క పూజారి కుటుంబం వ్యవసాయా-నికి ఉపయోగించుకుంటున్నారు. గ్రామంలో 250 ఇండ్లలో నివాసంగా గ్రామ ప్రజలు ఉన్నారు.

గొపాలదిన్నె గ్రామంలో 201 గృహాలు కలవు. మొత్తం జనాభా 2021-2022 ప్రకారం 858 నుంచి 981 మధ్య జనాభా ఉంది. ఇందులో మహిళలు 432 ఉన్నారు. పురుషులు 444 మంది ఉన్నారు. మొత్తం అక్షరాస్యుల సంఖ్య 374 గా ఉంది. ఇందులో 240 మంది పురుషులు ఉన్నారు. 134 మంది స్త్రీలు అక్షరాస్యులుగా ఉన్నారు. గ్రామంలో ప్రజలు అందరు వివిధ నైపుణ్యాలు కల్గిన్నారు. సంఖ్య 508 ఇందులో పురుషులు 264 మంది ఉన్నారు. ఇంకా పురుషులు 244 మంది స్త్రీలు ఉన్నారు. 152 మంది వ్యవసాయం పైన ఆధారపడి ఉన్నారు. ఇందులో 106 మంది పురుషులు ఉన్నారు. అలాగే 46 స్త్రీలు ఉన్నారు. 280 మంది రోజువారి కూలీలుగా వ్యవసాయ పనుల్లో జీవనం కొనసాగిస్తున్నారు. అందులో పురుషుల సంఖ్య 119 గా ఉన్నారు. అలాగే 161 మహిళలు కూలీలుగా జీవనం కొనసాగిస్తున్నారు. అలాగే యువతి, యువకులు 50 నుంచి 60 మంది ఉన్నారు. వీరుందరు వివిధ ప్రాంతాలలో చదువును కొనసాగిస్తున్నారు. గ్రామంలో ఎక్కువ మంది వ్యవసాయ కూలీలుగా జీవనం కొనసాగిస్తున్నారు గ్రామంలో నిరక్షరాస్యులు తక్కువగా ఉన్నది. గ్రామంలో అభివృద్ధి కూడా చాలా తక్కువగా ఉన్నది.

## సామాజిక అంశాలు

గోపాలదిన్నె గ్రామంలో కులాలు, మతాల మధ్య సంబంధం లేకుండా ఐకమత్యం కలిసిమెలిసి ఉంటారు. ప్రజలు అందరు బంధుత్వం కల్గి వరసలు పెట్టి పలుకరిస్తారు. అలాగే ఒకరికి ఒకరు వ్యవసాయ పనుల్లో సహాయపడతారు. ఒకరి పనిముట్లని ఇంకొకరు స్నేహపూర్వకంగా వినియోగించుకుంటారు. అలాగే ఎద్దులను కూడా వినియోగించుకుంటారు. అలాగే సామాజిక వర్గాల మధ్య సమన్వయంగా కులవృత్తాల వారు అందరు కలిసి మెలిసి ఒక మాట మీదగా ఉండేవారు.

## సాంస్కృతిక అంశాలు

గ్రామంలో జానపద పాటలు గ్రామంలో వ్యవసాయ పని చేసేటప్పుడు ఆ కష్టాన్ని జానపద పాటలు పాడుకుంటు మరిచిపోతారు. అలాగే కోలాటం చేస్తారు. ఇప్పుడు కూడా యువకులకు కోలాటం శిక్షణ ఇస్తారు. అలాగే గ్రామంలో వర్షాలు పడనప్పుడు గ్రామంలో ప్రజలు అందరు. కులమత సంబంధం లేకుండా ఊరి బయట ఉన్న గుంట రంగస్వామి ఆలయం దగ్గర వెళ్లి గంపలలో ఆహారపదార్థాలు తీసుకొని పోయి అక్కడ వంట చేసి దేవుడికి నైవేద్యం పెడితే వర్షాలు పడుతాయి భావనతో గంపజాతర జరుపుకుంటారు. గ్రామంలో ఏరువాక పూర్ణిమ ఒక ఉత్సవంగా జరుపుకుంటారు. వ్యవసాయంకి అనుగుణంగా జరుపుతారు. గ్రామంలో అక్షరాస్యత అప్పట్లో చాలా తక్కువగా ఉంది. ఇప్పుడు 80% అక్షరాస్యత కల్గి ఉన్నది. గ్రామంలో నిరుద్యోగం ఉన్నది. కాని నిరుద్యోగులు వ్యవసాయం మరియు కులవృత్తుల పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలో పిల్లలందరు విద్యను అభ్యసిస్తున్నారు.

## తెలంగాణాలో ఉద్యమం - పునర్నిర్మాణం:

గ్రామంలో తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల విద్య పై ప్రభావం చాలా ఎక్కువగా ఉన్నది. తెలంగాణ వచ్చిన తర్వాత గ్రామంలో పరిస్థితులు చాలా మెరుగుపడ్డాయి. ఉల్లలో రోడ్డు, త్రాగునీటి వ్యవస్థ మరియు శ్మశానవాటిక నిర్మాణం, చెట్లు ఎక్కువగా నాటడం, మరియు పారిశుద్ధ్య వ్యవస్థ ఏర్పాటు అలాగే గ్రామంలో కులాల వారిగా వారికి గొర్రెలు, బర్రెలు ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. రైతులకు రైతుబంధు పథకం ద్వారా వ్యవసాయ పెట్టుబడికి చాలా సౌకర్యంగా ఉన్నది. కుల వృత్తుల వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు లభిస్తున్నాయి. వృద్ధులకు నిత్యావసరులకు సహాయంగా పింఛను అందిస్తున్నారు.